

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కుత్బుల్లాపూర్: నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం తిరంగా ర్యాలీలు కొనసాగాయి. దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, నిజాంపేట్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జీహెచ్ఎంసీ సర్కిళ్ల పరిధిలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో జాతీయ జెండాలను చేతబూని తిరంగా ర్యాలీలో పాల్గొని తమ దేశభక్తిని చాటారు.


గండిమైసమ్మ బీజేపీ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో..


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పాల్గొన్న ర్యాలీలో కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్


జీడిమెట్ల డివిజన్ పరిధిలో జరిగిన తిరంగా ర్యాలీలో జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి


రంగారెడ్డినగర్‌లో.. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



శ్రీవిద్య కళాశాలలో ఫ్లాష్‌మాబ్



చింతల్: విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని శ్రీవిద్య జూనియర్, డిగ్రీ కళాశాల చైర్మన్ విశ్వనాధచారి అన్నారు. గురువారం చింతల్ సాగర్ ఎంక్లేవ్‌లోని శ్రీవిద్య జూనియర్ డిగ్రీ కళాశాలలో ఫ్లాష్‌మాబ్ డ్యాన్స్ షో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు భార్గవి, భాస్కర్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సీపీఐ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



జగద్గిరిగుట్ట: సీపీఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు గాజులరామారం, మహారాజా గార్డెన్‌లో జరుగనున్నట్లు మహాసభల ఆహ్వాన కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసురత్నం తెలిపారు. గురువారం జగద్గిరిగుట్ట పైపులైన్ రోడ్డులో మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ విరివిగా విరాళాలు ఇచ్చి జయప్రదం చేయాలని కోరారు. భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు నిండిన సీపీఐ పార్టీకి ప్రజల మద్దతు కూడగట్టుకొని అనునిత్యం ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. జవహర్ నగర్, గిరి ప్రసాద్ నగర్, మేడిపల్లి రావినారాయణరెడ్డి నగర్, జగద్గిరిగుట్టు గిరి నగర్ ప్రాంతాల్లో లక్షలాది పేద ప్రజలకు ఇండ్లు కేటాయించడంలో ప్రముఖ పాత్ర సీపీఐదేనన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చిగురు వెంకటేష్. బుజ్జిని హరినాథరావు, చల్లపల్లి రాములు, రాజు, ఇమామ్, శంకర్, రాములు, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని జేపీఆర్ ఎన్‌క్లేవ్‌లో గురువారం సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకుడు ఒక్కంటి దయాకర్, కాలనీ వ్యవస్థాపకుడు పోరెడ్డి జయ ప్రకాశ్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

దాడిపై పోలీసుల విచారణ


పోలీస్ అధికారులకు ఘటనను వివరిస్తున్న దళిత సంఘాల నాయకులు

సుభాష్‌నగర్: అంబేడ్కర్ భవనం వద్ద మూత్ర విసర్జన చేస్తున్న వ్యక్తిని ప్రశ్నించిన దళితుడు రాజుపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్‌బాబు డిమాండ్ చేశారు. సూరారం అంబేడ్కర్ భవనం వద్ద నివసిస్తున్న దళిత నాయకుడు రాజుపై స్థానికంగా ఉండే వారాల వినోదు, అనుచరులు హరీష్‌రెడ్డి, రమేషు, సూరి దాడి చేయడాన్ని ఖండిస్తూ గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని అసిస్టెంట్ కమిషనర్ శంకర్, సీఐ సుధీర్‌కృష్ణ సందర్శించి విచారించారు. దళిత నాయకులు జేమ్స్, ఐలయ్యగౌడ్, ప్రేమ్ కుమార్, బూరుగు రవి, నరసింహ. సాంబయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.







